


ఈ వారం కథ

# వశిష్ఠ నవ్వుకుంది

రాజుపాలెం శివారు —

వంకర టింకర బాటల కిటూ అటూ బురదలో నాటిన కాకి గూళ్ళు లాంటి

యిళ్ళ మధ్య - చూడగానే కొట్టొచ్చినట్టు కనిపించే రంగు రంగుల డాబా —

పిట్టగోడ మీద కూర్చుని — బారెడు దూరంలో భారంగా ధీర గంభీరంగా

ప్రవహిస్తున్న వశిష్ఠను చూస్తూ పరవశంగా ఆలోచిస్తోంది మల్లిక.

పచ్చాపచ్చని పొలాల మధ్యగా గలగలా జారి పోతున్న వశిష్ఠ —

దబ్బపండు లాంటి కోనసీమ కోమలి ఆకు పచ్చని పరికిణీ కట్టుకొని గుండెల మీదుగా కప్పుకున్న గోధుమ వర్ణపు ఓణీ లాగ — మిలమిలా మెరిసిపోతోంది.

కోటి పచ్చల సీమ నా కోనసీమ — అని మురిసి పోతూ చుట్టూ ఓసారి కలియజూసింది మల్లిక.

దిగ్భ్రాంతి కొలిపే అందం కోనసీమకే స్వంతం!

అడుగడుగునా నింగిలోకి తొంగిచూసే కొబ్బరి చెట్లూ —

చెట్టు చెట్టునా ఆ దేవతల్ని హలో అని పిలిచి పులకరించే కర్పూర కేళీ గెలలూ—

ఈ కోనసీమలో కూర్చునే ఆ విశ్వకవి జాతీయ గీతం రాశారా అనిపిస్తుంది.. ఎటుచూసినా సస్య శ్యామలాం.. సుజలాం.. సుఫలాం.. మలయజ శీతలాం...

గోదావరి శాఖలు ఇటు గౌతమి నుంచి అటు వశిష్ఠను కలుపుతూ సన్నగా పరుచుకున్న తారురోడ్డు — ఆ రోడ్డు పొడవునా ఒక ప్రక్క జనావాసాలు — రెండో ప్రక్క పంట కాలువ.

ఆ కాలువకు అటు ప్రక్క బర్రు పోవడాన్కి వీలైనంత వెడల్పు గట్టు— ఎత్తుగా. ఆ గట్టు దాటితే వశిష్ఠ!

ఆ గట్టు మీదుగా నడుస్తూ పోతోంటే — యిటు కాలువ, అటు నది! కుడి ఎడమల కమనీయ దృశ్యాలు! మనసు నిండగా కనుల పండుగ!

ఆ రంగు రంగుల డాబా లక్ష్మీపతిగారిది. ప్రక్క గ్రామంలో ఆయనకు పదెకరాల మాగాణీ ఉంది.

**ప్రకృతి సహజంగానే అందమైనది. అందునా కోనసీమ లాంటి చోటయితే ఆ అద్భుత సౌందర్యం మనిషిని పరవశింప చేస్తుంది. అలాగే మనిషి ప్రకృతి కూడా మామూలుగా అయితే మంచిదే. కొన్ని సందర్భాలలోనే అది క్రూరమైనది. అయినప్పుడు ప్రకృతి ప్రశాంతంగా వున్నప్పుడు తాను వికృతంగామా, ప్రకృతి ప్రళయ రూపంలో వున్నప్పుడు తాను ప్రణయ రూపంతోనూ వుండే మానవ ప్రకృతికి అర్థమేమిటో?**

ప్ర ఫు ల్ల చ ం ద్ర

అక్కడ ఎకరం ఖరీదు రెండు లక్షలు పైమాటే! అందువల్ల లక్ష్మీపతి నిజంగా లక్షలకు పతి! లక్ష్మీపతి!

వాళ్ళబ్బాయి మధు, అమ్మాయి మల్లిక కాలేజీలో చదువుతున్నారు. వాళ్ళింటికి ఎదురుగా పంటకాలువ మీద సన్నని వంతెన ఒకటుంది. దాని మీదుగా కాలువ దాటి గట్టు మీదకు వెళ్ళొచ్చు.

పిట్టగోడ మీద నుంచి లేచి కూనిరాగం తీస్తూ సవార్లు చేస్తూ వశిష్ఠ వైపు చూసింది మల్లిక.

పది మైళ్ళ దూరాన పుణ్యక్షేత్రం వద్ద సాగర సంగమానికి పరుగులు తీస్తున్న ఆ నది నీళ్ళు సాధారణంగా స్వచ్ఛంగా స్ఫటికంలాగ వుంటాయి. సముద్రం ఆటుపోటుల కనుగుణంగా అవి కొన్నాళ్ళు ఉప్పగా, మరికొన్నాళ్ళు తియ్య తియ్యగా వుంటాయి! కానీ వర్షాకాలంలో మాత్రం చిక్కని టీ రంగులో వుంటాయి ఆ నీళ్ళు!

ఆమె నవ్వింది! ఆకాశం కిలకిలమంది. నందివర్ధనాలు జలజలా కురిసాయి. అనంత్ హృదయం కువకువలాడింది.

ఆ అదృష్టం చాలనుకున్నాడు కాబోలు — వెనుదిరిగి, వంతెన దిగి గట్టు మీదుగా మెల్లగా నడక సాగించాడు అనంత్.

ఆమె చూపులు తనని వెంబడిస్తున్నట్టు అతనికి తెలుస్తూనే ఉంది. కాదు, కాదు, వెంబడించడం కాదు! ఆమె చూపులే తనని నడిపిస్తున్నాయి!

ఆ భావం ఎంతో థ్రిల్‌గా అనిపించింది. పులకరింతగా ఉంది. పరవశంగా ఉంది! పరుగులు తీయాలనిపించింది! పిల్లిమొగ్గలు వేయాలనిపించింది! కానీ పరవశాన్ని అదుపుచేసుకున్నాడు.

వెనక్కి తిరిగి ఆమె వైపు మళ్ళీ చూడాలనిపించింది. గట్టు మీదకు రమ్మని సైగ చేయాలనిపించింది. కానీ ఆ కనిపించేది.

ఆ తర్వాత కళ్ళ భాష...

అటు తర్వాత చీటీలు... క్రమంగా —

ఒకరి నొకరు చూడకుండా ఉండలేని పరిస్థితి దాపురించింది!

కానీ — యిప్పుడు కాలేజీ లేదు — సమ్మె!

ఆ సమ్మెకు కారణం — ప్రభుత్వం హడావుడిగా ప్రవేశపెట్టిన రిజర్వేషన్‌ల హెచ్చింపు!

ఆ ఉత్తరువు అనంత్ కిష్టం! మధుకి కష్టం!

రిజర్వేషన్‌ల హెచ్చింపుకు వ్యతిరేకంగా మధు వర్గం సమ్మె చేయిస్తోంది. అనంత్ వర్గం మొదట్లో ప్రతిఘటించినా — విద్యార్థుల మధ్య వైషమ్యం తగదని కొంత, బలం చాలక కొంత — వెనక్కి తగ్గింది. కానీ ఆ జీవన్మరణ ధర్మమా అని రెండు వర్గాల మధ్యా నిప్పు పడింది... రాజుకుంటోంది.




ఇప్పుడా నదిని చూస్తోంటే — స్వర్గంలో టీ తయారుచేసి దేవతలు సముద్రులవారికి ఆ టీని వశిష్ఠ ద్వారా పంపుతున్నట్లు అనిపించింది మల్లికకు!

అస్తమిస్తున్న సూర్యుడు ఆకాశంలో పెద్ద నారింజ పండులాగ వేలాడుతున్నాడు! ఆ నారింజపండు చుట్టూ గోల్డ్‌స్పాట్, లిమ్కా, కిస్మత్ మడుగుల్లాగ రంగు రంగుల మేఘాలు వ్యాపించి వున్నాయి. నదికి ఆ ఒడ్డున దూరంగా ఉన్న లంకల్లోని కొబ్బరి చెట్లు — చిత్రకారుని కుంచె విదిలింపు వల్ల ఏర్పడిన రంగుల మచ్చల్లాగ కనిపిస్తున్నాయి.

మల్లిక దృష్టి క్రమంగా గట్టు మీదుగా వంతెన మీదకు మళ్ళింది.

ఆ చూపు కోసమే ఎదురుచూస్తూ వంతెన మీద నిల్చున్న అనంత్ — చెయ్యి ఊపాడు.

కోరికనూ అదుపుచేసుకున్నాడు.

తను సైగ చేయడం వాళ్ళన్న చూస్తే కొంప మునుగుతుంది. తర్వాత తనకిక ఆ చూపులు కూడా దక్కవు!

కాలువ వైపు కాక, నదివైపు గట్టు దిగి [illegible]మున కూర్చుని ఆకాశం వైపు చూశాడు అనంత్.

ఇంతవరకూ ఎర్రగా మిలమిల మెరిసిన నారింజ పండుని ఆకాశం మింగేసింది. ఆ ఎరుపు మాత్రం అంతటా పరుచుకుంది. ఆ ఎరుపు చూడడం ఇష్టం లేనివాడిలాగ దృష్టి మరల్చుకున్నాడు అనంత్.

మధు, మల్లిక చదువుతున్న కాలేజీలోనే అనంత్ బియస్సీ చదువుతున్నాడు.

కాలేజీ లైబ్రరీలోనో, వెయిటింగ్ రూం నుంచి క్లాస్ రూంకి వెళుతూనో రోజూ అతనికి మల్లిక

ఏ సౌభాగ్యవతి జడ పువ్వో నదిలో పడి గిరగిరా సుడులు తిరుగుతూ కొట్టుకు వస్తోంది.

అనంత్ ఆలోచనలు కూడా అలాగే సుడులు తిరుగుతున్నాయి. అతని హృదయం అల్లకల్లోలంగా ఉంది. భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది.

ఇంట్లో ఆర్థిక సమస్యలు!

తొందరగా డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగం వెదుక్కోవాలి.

సమ్మె ఎంత కాలం కొనసాగుతుందో! పరీక్ష లెప్పుడవుతాయో! డిగ్రీ ఎప్పుడు చేతికొస్తుందో!

ఆ మాత్రం రిజర్వేషన్ లేకపోతే ఉద్యోగం దొరకడం మాటలా! తమ యిష్టాలకు వ్యతిరేకంగా, తమ ప్రయోజనాలకు భంగం కలిగే రీతిలో సమ్మె జరుగుతోంది. వీళ్ళు వాళ్ళని తిడుతున్నారు. వాళ్ళు వీళ్ళని కొడుతున్నారు.

తెలుగు కళా సమితి (మస్కట్) వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ

## ఈ వారం కథ

ఘర్షణలూ.. వైషమ్యాలూ...

పమ్మె సుదీర్ఘ కాలం కొనసాగరాదనీ, ఫలానా తేదీ నాటికి విరమించకపోతే తాము కాలేజీకి వెళ్తామని ఒక వర్గం —

‹ మీరు కాలేజీకి ఎలా వెళ్తారో చూస్తాం' అని మరో వర్గం —

పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది...

ఆ ఆలోచనలు అనంత్‌కి ఉపశమనం కలిగించలేదు. వాటికి కామా పెట్టి, మల్లిక గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు.


రంగుల కలలాంటి భవనంలో మల్లిక నివాసం!

చెదరిన కలలాంటి పూరిపాకలో తన నివాసం!

అంతస్తుల అంతరమే కాదు, కులాల అడ్డు గోడలు— యిదిగో యిప్పుడు సమ్మె వల్ల వైషమ్యాలు!

ఆమె తనకు దక్కేనా?

తనది పేరాశ! పేదవాడి ఆశ పెదవికి చేటు!



మల్లిక గురించి ఆలోచనలూ అతనికి మన శ్శాంతి నివ్వలేదు.

వశిష్ఠ మీదకు దృష్టి మరల్చి... ఉలిక్కిపడ్డాడు!

ఆగస్టు నెలలో వశిష్ఠకు ఉరవడీ, పరవడీ మామూలే. కానీ యిప్పడీ ఉరవడిలో ఏదో ఉన్మాదం! పరవడిలో ఏదో పగ! నదీ గర్భంలో నిద్రిస్తున్న భయంకర అంధకాసురు డెవడో హఠాత్తుగా మేల్కొని ఆవులిస్తున్నట్టు అనిపించింది అనంత్‌కి.

ఉప్పెన రాదు కదా!

ఎప్పుడో ఇరవై ఏళ్ళ క్రితం వచ్చిన ఉప్పెన గురించి అమ్మ చెబుతూ ఉండేది. ఆ బీభత్సం తలచుకొని అతని హృదయం ఝల్లుమంది.

* * *

గంట గంటకూ — నీటి మట్టం పెరుగుతోంది.

పెరుగుతున్న నీటి మట్టం చూట్టానికి జనం తండోపతండాలుగా గట్టు మీద తిరుగుతూ గత వరదల విశేషాలు ఉత్సాహంగా చెప్పుకుంటున్నారు. ఈసారి ఉప్పెన రాదన్న ధీమా కాబోలు!

రాజుపాలెం నడిబొడ్డులో నావల రేవు ఉంది. అటు నేవున్న లంకల్లోకి వెళ్ళాలన్నా, సమీప నగరం పాలకొల్లు వెళ్ళాలన్నా ఆ రేవులోనే నావ ఎక్కాలి. గట్టు దిగి నావ వద్దకు వెళ్ళడానికి మెట్లదారి — ఆ దారి ప్రక్కనే చిన్న ఆలయం ఉన్నాయి. దాని గోడ మీద వివిధ సంవత్సరాల్లో వరద మట్టాలు సూచించే గీతలున్నాయి.

చూస్తుండగానే వశిష్ఠ బుసలుకొడుతూ మెట్లెక్కి ఆలయంలో ప్రవేశించి వేంకటేశ్వరస్వామి పాదాలను తాకింది. క్రమక్రమంగా పాత వరద గీతలు ఒక్కొక్కటే దాటుతూ స్వామివారి నడుము వరకూ నీరు వచ్చేసింది. గట్టుతో పోటీపడి దోబూచులాడుతోంది. నగర ప్రవేశం ఎప్పుడెప్పుడా అని తహతహలాడిపోతోంది — టిక్కట్ లేకుండా సినిమా హాలులోకి దూకే అదను కోసం నక్కి నక్కి చూస్తున్న ప్రేక్షకుడిలాగ!

మంది తోసుకొస్తే ఒక్క గేట్ కీపర్ ఏమీ చేయ లేడు ప్రక్కకి తప్పుకొని దారి వదలడం తప్ప!

అలాగే ఉంది గట్టు పరిస్థితి!

అప్పుడూ —

గట్టున నిలచి వేడుక చూస్తున్న జనం నోళ్ళు మూతపడ్డాయి. ఉప్పెన... ఉప్పెన... అని గుండెల్లో సన్నని రొద ప్రారంభం అయింది. అందరి మనసులో మాట అదే అయినా ఆ మాటను బయటకు ఉచ్చరించ డానికి ఎవరికీ ధైర్యం చాలడం లేదు.

గట్టు మీద మందే ఆపద మొక్కులవాడికి మొక్కులు మొదలుపెట్టారు.

సాయంత్రం ఆరు..

సూర్యుడు అస్తమించాడు. ఆకాశం అంతా ఎరుపు పరుచుకుంది. ఆ ఎరుపు రాబోయే ప్రమాదాన్ని హెచ్చరిస్తున్నట్లుంది!

అప్పుడు అధికారులలో చలనం కలిగింది. హడావుడిగా గట్టు పొడవునా వెదుళ్ళు పాతి, ట్యూబులైట్లు తగిలించారు.

నీటి మట్టం స్తంభించింది కాని జనానికి ఊరట కలగలేదు. పొంచి చూస్తున్న రెండు ప్రమాదాలు వారిని కలవరపెడుతున్నాయి.

నీరు స్తంభిస్తే గట్టు నానిపోయి గండి పడుతుంది. అర్ధరాత్రి గండి పడితే అంతా అల్లకల్లోలమే.. అకటా వికటమే.

మరో ప్రమాదం — తీరం పొడవునా గట్టు ఒకే ఎత్తులో లేదు. లోతట్టు గ్రామాలవారు తమ గ్రామాలు ముంపుకి గురికాకుండా ఎగువ తట్టున గట్టు తెగగొట్ట వచ్చు. అలా జరిగితే మొదట మునిగిపోయేది రాజుపాలెమే. ఇరవై ఏళ్ళ క్రితం విద్రోహ చర్య వల్లనే రాజుపాలెం మునిగిపోయింది. ఈ రాత్రి కూడా ఆ సంఘటనే పునరావృత్తం కావచ్చు.

అందరి గుండెలూ బితుకు బితుకు మంటున్నాయి. ఏమీ పాలుపోక ముఖాలు చూసుకున్నారు. అన్ని ముఖాల లోనూ ఆరాటమే! క్రమంగా ఆ ముఖాలలో భయం పలచబడింది. ఏదో కర్తవ్యం చిక్కబడుతోంది. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూస్తూ కూర్చునే సమయం కాదు.

వారి హృదయాల్లో బాధ్యత మేల్కొని — మతం, గితం, కులం, గిలంలను పారద్రోలింది. చెయ్యీ చెయ్యీ చేర్చారు. భుజం భుజం కలిపారు. రాత్రంతా గట్టుకి కాపలా కాయాలని నిర్ణయించుకున్నారు.

వాళ్ళక్కడ గట్టు మీద గస్తీ తిరుగుతోంటే రాజుపాలెంలో నిశ్చింతగా నిద్రిస్తున్న ప్రజలు —

అర్ధరాత్రి ఫెళఫెళార్భాటాలు విని ఉలిక్కిపడి లేచారు.

కరెంట్ లేదు...

చిమ్మచీకటి... భోరున వర్షం... అది వర్షమో, గండి పడిందో అర్థంకాక ప్రజలు భీతావహులై పోయారు.

గండి పడలేదుగాని... కుంభవృష్టి!... నిర్దయగా, పైశాచికంగా..మిన్నూ మన్నూ ఏకం చేస్తూ..

గట్టు కాపలా కాస్తున్న యువజనం కకావికలై తల కాపు కోసం పరుగులు తీశారు. అటు వశిష్ఠ.. యిటు

పోలీసుని చూస్తున్న ఇద్దరు పిల్లల సంభాషణ:

"ఆయన కూడా మనలాగే బెల్టుల లాగు వేసుకున్నాడురోయ్"

"భలేవాడివిరా! ఆయనకు మాత్రం లాగు జారిపోదేవిట్రా!"

—ఎస్.ఎస్.ఆర్

పామర్రు



6-4-90

## ఈ వారం కథ

వర్షం.. ఆపై పొంచివున్న విద్రోహ ప్రమాదం!

ప్రకృతి సహకరిస్తేనే మానవుని మనుగడ! లేకపోతే గడగడ! ప్రకృతి అలిగిన వేళనే మానవుని అల్పత్వం, బలహీనత బయటపడేది! అప్పుడే దేవుడు జ్ఞాపకం వస్తాడు.

భగవంతుడా, రక్షించు.. రచ్చించు.. అని శతకోటి మౌన ప్రార్థనలు!

ఆ ప్రార్థనల్ని భగవంతుడు విన్నాడో ఏమో — కుండపోతగా కురిసిన వర్షం గంటన్నరకు ఆగింది.

యువకులంతా మళ్ళీ గట్టుమీదకు పరుగులు తీశారు. ఎవరిదో డైనమో తెచ్చి బిగించారు. ట్యూబు లైట్లు వెలిగించారు.

బృందాలుగా విడిపోయి గట్టు పరీక్షకు బయలు దేరారు.

వర్షం వల్ల గట్టు బాగా నానిపోయి బురద బురదగా తయారైంది. ఆ బురదలోనే వారి అడుగులు కదులుతున్నాయి.

కొందరు భయం భయంగా ఆగిపోయారు. మిగిలిన వాళ్ళు అక్కడకు పరుగున వచ్చారు. అందరి గుండెలూ ఒకే ఝల్లుమన్నాయి.

లక్ష్మీపతిగారి డాబాకు ఎగువగా పది గజాల పొడవునా గట్టు పెళ్ళలు పెళ్ళలుగా విరిగి పడిపోతున్నది! ఏ క్షణంలోనైనా గండి పడవచ్చు! అందరి ఆలోచనలూ స్తంభించిపోయాయి. హృదయసీమల్లో భేతాళ స్వరాలు! భీతావహ సుడిగుండాలు!

ఇప్పుడేం చేయాలి? ఏం చేయాలి?

రెండు నెలలు ముందు నుంచి రాళ్ళు, సిమెంట్, ఇసుక స్టాకులో సిద్ధంగా వుంచుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలయితే వున్నాయి గాని ఆ రాళ్ళు సిమెంట్, ఇసుక ఎవరి ఇళ్ళు కట్టడానికి ఉపయోగ పడ్డాయో వైనం లేదు. గట్టుని అప్రమత్తంగా కాపాడి ప్రజల్ని రక్షించవలసిన ఉద్యోగులు ఎక్కడికి పోయారో పత్తా లేదు. అవన్నీ ఆలోచించే సమయం కాదు.

రక్షణ బాధ్యతను తన భుజ స్కంధాలపై వేసుకుంది యువత. ఫలానా గ్రామంలో ఇసుక వుంది అన్నారెవరో. వెంటనే ఐదు ట్రాక్టర్లలో జనం బయలు దేరారు. ఆ ట్రాక్టర్లు ఎవరివి? ఆయిల్ ఖర్చు ఎవరు భరిస్తారు? అన్న మీమాంస కలగనే లేదు.

వర్తకులు ఖాళీ సంచులు, పురికొస తెచ్చారు.

ఇసుక వచ్చింది.


ఇసుకను సంచుల్లోకి ఎక్కించడం, మూతి కట్టడం, వాటిని మోసుకుపోయి - మట్టి పెళ్లలు విరిగిపడుతున్న చోట పడవేయడం-

అదృశ్య కంట్రాక్టర్ ఎవరో ఆదేశించినట్లు తాము చేయవలసిన పని ముందే నిర్దేశించబడినట్లు ప్రజలు చక చకా పనిలో ప్రవేశించారు.

పుస్తకాలు మోయడం కూడా నామోషీగా భావించి చేతులూపుకుంటూ కాలేజీకి వెళ్లే విద్యార్థులిప్పుడు ఇసుక బస్తాలు మోస్తున్నారు! రెండు రోజుల క్రితమే రిజర్వేషన్ హెచ్చింపుకి వ్యతిరేకంగా 'ప్రతిభకు ఫలితం ఇదే' అంటూ రోడ్లు తుడిచి, బూట్‌పాలిష్ చేసి, బస్ స్టాండులో సామాన్లు మోసి నిరసన తెలియజేసిన విద్యార్థులే ఇప్పుడు రాళ్ళు మోస్తున్నారు!

ఇది నిరసన కాదు! బాధ్యత!! కర్తవ్యం!!!

"ప్రతిభ మీ కులాలకే స్వంతం కాదు, మాలోనూ



వున్నారు ప్రతిభావంతులు!" అంటూ రెండు రోజుల క్రితం ఆ వర్గాన్ని ఎదిరించి సవాలు చేసిన యువకులు ఇప్పుడు వాళ్లతోనే చేతులు కలిపి బాధ్యతలో పాలు పంచుకుంటున్నారు.

వందలు వందలు కాళ్ళు పరుగులు తీస్తున్నాయి. వందల కొద్దీ చేతులు బస్తాలు నడిపిస్తున్నాయి. వందల మనసులు ఏకాగ్రమై ఒకే ఒక మహత్కార్యంలో నిమగ్నమై యున్నాయి.

అదొక అపూర్వ దృశ్యం! అనూహ్య ఐకమత్యం! భిన్నత్వంలో ఏకత్వం!

కానీ... వాళ్లెంతగా ప్రయత్నిస్తున్నా... వేస్తున్న కొద్దీ ఇసుక బస్తాలు కొట్టుకుపోతున్నాయి. గట్టు పెళ్లలు విరిగిపడిపోతూనే వున్నాయి. బురదలో కాళ్ళు జారిపోతుంటే గట్టుమీద నిలబడడమే కష్టం అయిపోతున్నది.

హఠాత్తుగా వారొక నిజాన్ని గ్రహించారు. తమ ప్రయత్నం వ్యర్థం అని! మహా అయితే ఒక గంట. అంతే! ఈలోగా గండి పడడం ఖాయం!

విషాద వదనాలతో గట్టు దిగి రోడ్డు మీదకు వచ్చేశారందరూ.

ఆ వార్త దావానలం లాగ గ్రామంలో వ్యాపించింది. భయం... భయం... దిక్కుతోచని అయోమయం...

ఏడుస్తూ వీథుల్లో పరుగులు మొదలు పెట్టారు కొందరు. ఆ ఏడుపు విని వశిష్ఠ వెనకంజ వేస్తుందని కాబోలు!

సామాను మూటలు కట్టి లక్ష్మీపతిగారి డాబా మీదకు చేరుకుంటున్నారు కొందరు.

స్వంత ఇల్లు వదిలి రానని కొందరు మొరాయిస్తే, 'చస్తావ్ పదపద' అని ఇంకొందరూ... ప్రమాదం ముంచుకొస్తున్నప్పుడు కూడా వాదోపవాదాలూ, తర్జన భర్జనలూ... పిల్లల ఏడుపూ... పెద్దల పెడబొబ్బలూ...

భయం - కలరా లాగ వ్యాపిస్తోంది.

అక్కడ గట్టు వద్ద యువజనంలో ఇంకా ఆశ చావలేదు. ఆలోచిస్తున్నారు. ఏం చేయాలి? ఎలా?


"సిమ్మెంట్!" హఠాత్తుగా ఎవరో అరిచారు.

నిరాశా నిస్పృహలతో అచేతనమైన యువజనం హఠాత్తుగా జాగృతం అయింది. స్తంభించిన వాతావరణం ఒక్కసారిగా మేల్కొంది.

సిమ్మెంట్ గొడౌన్ వైపు ట్రాక్టర్లు పరుగులు తీశాయి. ఆ గొడౌన్ తలుపులు మూసి వున్నాయి. కాపలా వాడిని పక్కకు నెట్టేసి తాళం బద్దలు కొట్టి సిమ్మెంట్ బస్తాలు స్వాధీనం చేసుకున్నారు.

సిమ్మెంట్ ఇసుక కలిపి సంచులలో పోసేది కొందరు






"ఇక్కడకు వచ్చే ఖైదీలకు వారి పూర్వపు వృత్తును బట్టి పనులు ఇస్తుంటాం. నీ వృత్తేమిటి?" అడిగాడు జైలు అధికారి.
"నేను ఇంతకు ముందు గుర్కాను బాబయ్యా."

—ఎస్.ఎస్.ఆర్
పామర్రు

## పాకెట్ స్టోరీ

# 'ప్రసాద్ ఓ ఇంటి వాడయ్యాడు'



అక్షరాలా అగ్నిసాక్షిగా తాళి కట్టడమే గాక, సొంత ఇల్లు కూడా కొనుక్కున్నాడు.

కొత్త ఇంట్లో కొత్త దంపతులు- కొత్త సామానుతో కాపురం మొదలెట్టబోతూ ఆ ఇంటికి రంగులు కూడా వేయించాడు. మూడు రాత్రుల ముచ్చట కూడా తమ సొంత ఇంట్లోనే ముగించారు. పాలు పొంగించిన ఇంట్లోనే పాపాయిని ఎత్తుకోబోతున్నామన్న వార్తని నెల రోజుల తర్వాత అందించిందా ఇల్లాలు. ప్రసాద్ ఆనందానికి అవధుల్లేవు. అలా ఆనందాన్ని ఇచ్చి పుచ్చుకుని ఆదమరచి నిద్రబోతుండగా అలికిడయినట్టుంటే ప్రసాద్‌కన్నా ముందుగా అతడి అర్ధాంగి మేల్కొంది. భర్తని మెల్లగా మేల్కొలిపింది.

"ఏమండీ దొంగ..." అంటూ కిటికీవైపు చూపించింది.

కటికీ తలుపుల్ని తెరిచే ప్రయత్నంలో వున్న దొంగని చూసి భార్య మరెక్కడ బిగ్గరగా అరుస్తుందోనని ఆమె నోరు మూశాడు ప్రసాద్.

'దొంగ' అని కేకలు పెట్టి ఇరుగు పొరుగుని నిద్రలేపి, అతడిని పట్టుకునే ప్రయత్నం చేయకుండా భర్త తన నోరెందుకు నొక్కుతున్నాడో ఆమెకి అర్థం కాలేదు. భర్త ముఖంలోకి అయోమయంగా చూసింది.

"పిచ్చిమొద్దూ, రంగులు వేసిన తర్వాత కటికీ తలుపులు మూసుకుపోయాయి. ఎంతయినా దొంగోడు పనివాడు కదా- తలుపులు తీస్తాడేమో, ఓ అవకాశం ఇచ్చి చూద్దాం" అన్నాడు భార్య చెవి దగ్గర గుసగుసగా.

—వి. కృష్ణప్రియ

## ఈ వారం కథ

మూతులు కట్టేది కొందరు - వాటిని అందుకుని గట్టుకు చేర్చేది కొందరు - పేళ్లలూడినచోట ఆ బస్తాలను పడవేసేది కొందరు.

ఆనాడు సముద్రానికి సేతువు నిర్మించిన రామభక్త వానరముల మాదిరి - అందరూ ఒకటిగా పని చేసి, నిలబడి గట్టుని నిలబెట్టారు.

తూరుపు తెలతెలవారుతూ వుండగా అందరి హృదయాలూ కిలకిలలాడాయి. ఉదయిస్తున్న సూర్యనిలాగ అందరి ముఖాలూ వెలిగిపోయాయి. గండం గడిచింది. హమ్మయ్య!

అదే సమయంలో నాగుల్లంక, పోలవరం, విజ్జేశ్వరంలలో గండ్లు పడడంతో నీరు అటువైపు పోయి, రాజుపాలెంకి ప్రమాదం తప్పింది.

కాని చుట్టు ప్రక్కల గ్రామాల్లోకి వరద నీరు చొచ్చుకు వచ్చింది. గుడిశలు కొట్టుకుపోయాయి. పంటలు నాశనం, ఆస్తులు వినాశనం! రోడ్లు ధ్వంసం.

ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో ప్రజలు ఇంటి కప్పల మీదకు ఎగబాకి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటున్నారు. కొందరైతే చెట్లు ఎక్కి కూర్చున్నారు.

ఇంక సహాయ కార్యక్రమాలు...

రాజుపాలెంలో కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం అయింది. విరాళాలు, ఆహార పదర్థాలూ సేకరించడం, పులిహోర తయారుచేయడం, ప్యాకెట్లుకట్టడం, వాటిని నావల్లో తీసుకువెళ్లి జలదిగ్బంధం అయిన ప్రజలకు పంచడం - అదీ కార్యక్రమం. నిండు నదిలో పడవ ప్రయాణం ప్రమాదం. అందుకని లక్ష్మీపతిగారి అబ్బాయి మధు విరాళాలు సేకరించే బృందంలో చేరాడు. ప్యాకెట్లు పంపకంలో అనంత్...

చుట్టూ ఉత్సాహంగా సహాయ కార్యక్రమాలు సాగుతోంటే ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోలేక విద్యార్థినులు కూడా కార్యరంగంలోకి దూకారు.

పడవనిండా పులిహోరా ప్యాకెట్లు మధ్య అనంత్, ప్రక్కన మల్లిక!

చేయవలసినంత బీభత్సం చేసేసి నంగనాచిలాగ గంభీరంగా ప్రవహిస్తోంది వశిష్ఠ.

అటు ఊగి ఇటు ఒరిగిపోయి ఏ క్షణాన మునిగిపోతోందో తెలియరాని పడవలో — అనంత్. ప్రక్కన మల్లిక. ఆమెకెంతో తమకంగా వుంది! థ్రిల్‌గా వుంది! ఉద్వేగంగా వుంది. తమ జీవిత నావ కూడా ఇలాగే అనంత దూర తీరాలకు సాగిపోవాలని తపన.

మల్లిక మదిలో మల్లెల మాలలూగుతున్నాయి. అనంత్ సన్నిధికి చేర్చినవరద వశిష్ఠకు మనస్ఫూరా కృతజ్ఞతలు చెప్పకుంది.

రెండు రోజులు ఆ పులిహోరానే పరమాన్నంలాగ స్వీకరించిన వరద బాధితులు మూడో రోజు-

"రోజూ పులిహోరా యేనా? స్వీట్లు పట్టుకు రండి! కూరలు కావాలి! ఆవకాయ లేదూ?" అని అడగడం ప్రారంభించారు.

మల్లికకు నవ్వు వచ్చేది.

వశిష్ఠ ఎవరి కెంత ఖేదం కలిగించినా అనంత్ మల్లికలకు మోదమే కలిగించింది. వారి చెయ్యీ చెయ్యీ కలిపింది. మనసులు మరింత చేరువ అయ్యాయి. ఊసులు మోసులయాయి. ఇంటికి వెళ్లాక కమ్మని కలర్ కలలు ఎక్కువైనాయి!

అయితే వాళ్ల ఊసులూ, ఊహలూ - గాలి మోసుకు పోయి లక్ష్మీపతి చెవిలో పోసి గుండెలో మంట రాజేసింది. మరో రెండు రోజులు గడిచాక ప్రభుత్వం పంపిన హెలికాప్టర్లు రంగంలోకి దూకి ఆహారపు పొట్లాలు జార విడవడం ప్రారంభించాయి.

పడవల్లో వెళ్లి పొట్లాలు పంచడం ఆగిపోయింది. అనంత్ మల్లికలకు చూపులు కరువయాయి.

వారం రోజులు గడిచాక ప్రాణాపాయం తప్పి, మచ్చలు మిగిలిన రోగిలాగ తయారైంది కోనసీమ!

వరద బీభత్స వార్తలు వెనకబడ్డాయి. కాని మరో సంచలన వార్త ఉప్పెనలాగ రాజుపాలెంని ముంచేసింది!

వశిష్ఠలో ఒక శవం!...... అనంత్!

"కాలు జారి నదిలో పడ్డాడు" అన్నారు కొందరు.

"హత్య" అన్నారు మరి కొందరు.

వాదోపవాదాలూ.. ఆవేశాలూ... ఆగ్రహాలూ... చివరకు మిగిలింది కంఠశోష... రోదన...!

ఆ సంచలనం సద్దుమణిగాక-

వశిష్ఠలో మరో శవం! ... మల్లిక!!

"కాలు జారి పడింది" అన్నారు కొందరు.

"కాదు, 'కాలు జారింది' అందుకే పడింది", అన్నారు మరి కొందరు గుంభనగా!

"ఆత్మహత్య" అన్నారు అభిజ్ఞులు.

ప్రకృతి భయపెట్టినప్పుడు కులం, మతం, హోదా మరచిపోయి అంతా ఒక్కటై మనుషులవుతారు. ఆ ప్రమాదం దాటగానే మనిష్కీ మనిషీ వేరు! ఒకరి కొకరు శత్రువు." వీళ్లు ఐక్యంగా వుండాలంటే ప్రకృతి బీభత్సాలూ యుద్ధాలూ అవసరం కాబోలు! ఛీ! ఏం మనుషులు వీళ్లు!" అనుకుంది వశిష్ఠ గంభీరంగా సాగిపోతూ.

✻




"నిన్ను పెళ్ళిచేసుకొని పదేళ్ళయింది కదా, నీవింకా ఇంటికి వచ్చిన ప్రతివారి దగ్గరా నీ మొదటి మొగుడు గురించి ఏడుస్తావెందుకు?" అడిగాడు ఆమె రెండవ భర్త.

"ఊరుకోండి. బ్రతికున్న భర్త గురించి ఏడిస్తే ఏమైనా బాగుంటుందా?"

—ఎస్.ఎస్.ఆర్.
(పొన్నూరు)